# అత్యాశగల కుక్క



ఒక కుక్క ఆకలితో తిరిగి తిరిగి చివరికి ఒక మాంసపు ముక్క దొరికించుకుంది.ఆ ముక్క మళ్ళీ ఏదన్నా వేరే కుక్క ఎత్తుకుని పోతుందేమో అని భయపడి ఇంటికి పరుగెత్తుకుంటూ పోతూండగా, దారిలో ఒక వంతెన దాటవలసి వచ్చింది.

అప్పుడు ఆ నీళ్ళలో తన నీడని తనే చూసుకుని ఇంకో కుక్క అనుకుని, దాని నోట్లో ఉన్న మాంసపు ముక్క కూడ తనే చేత చిక్కించుకోవాలని నీళ్ళలోకి దుమికింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు మన కుక్కగారి నోట్లో ఉన్న మాంసపు ముక్క ఆ నీళ్ళలో జారి పోయెను. నీడ కూడ మాయమయ్యి, ఇంకో కుక్క కూడా కనిపించలేదు. అలా ఉన్నది పోగొట్టుకుని ఆ రోజు అంతా ఆకలితో ఉండ వలసి వచ్చింది.

## పిల్లలూ మరి ఈ కథలో నీతి ఏమిటి ?

## ఎప్పుడూ తన వద్ద ఉన్నవాటితో తృప్తిగా ఉండవలెను. అత్యాశ ఎన్నటికీ కూడదు.

Keywords: Kukka - Atyaasa Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Kukka , Dog with bone

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com